


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 16 | జూన్ | 2025 | పేజీలు : 10




# చిగురిస్తున్న ఆశలు!



భూ భారతికి
పోటెత్తుతున్న దరఖాస్తులు
భూ భారతి ద్వారా సమస్యలు
పరిష్కారం కావొచ్చనే ధీమాలో
భూ యజమానులు
అధికారుల చెంతకు బారులు
తీరుతున్న ప్రజలు
ధరణి సాంకేతిక కారణాలతో
పేరుకుపోయిన సమస్యలు
ఈనెల 20 వరకు రైతుల నుంచి
దరఖాస్తుల స్వీకరణ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 15, మేజర్ న్యూస్, భూ భారతి తో భూ యాజమానుల ఆశలు చిగురిస్తున్నాయి. ధరణి లో సాంకేతిక కారణాలతో పేరుకుపోయిన సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం కావొచ్చనే ధీమాతో భూ యజమానులు ఉన్నారు. భూ సమస్యలను తెలుసుకునేందుకు అధికారులు నేరుగా తమ వద్దకే వస్తుండడంతో ప్రజలు అర్జీలు పెట్టుకునేందుకు బారులు తీరుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఎటువంటి దరఖాస్తులు వచ్చాయో మళ్లీ ఆవే సమస్యలు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో మిగతా 2లో..

## భగీరథ లీకేజీ... పట్టించుకోరా..?

### వల్లెంకుంట లో రోజుల తరబడి లీక్ అవుతున్న నీరు



2 లో



## అభివృద్ధికి వేసిన ప్రతి టెండర్ ప్రక్రియ తెరచిన పుస్తకమే

జైలుకు పోయే ముందు విచక్షణ లేకుండా మాట్లాడుతున్నారు

కేటీఆర్ నయిం నగర్ బ్రిడ్జి మీద వరద బాధితులకు ఇస్తానన్న 10 వేలు ఎక్కడ

కార్పొరేషన్ నుంచి ఫైనాన్స్ క్లియర్స్ లేకుండా 50 కోట్లు విడుదల చేశారు

మీ హయాంలో జరిగిన పాపాలను మేము శుద్ధి చేస్తున్నాం

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

2 లో

## ఈనెల 17న భూపాలపల్లి జిల్లాకు రానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### పర్యటనను విజయవంతం చేయాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### అధికారులతో కలిసి సభా స్థలం పరిశీలన



## భగీరథ లీకేజీ...


# పట్టించుకోరా..?

### వల్లెంకుంట లో రోజుల తరబడి లీక్ అవుతున్న నీరు

మల్హార్, జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య : వల్లెంకుంట మహారాజుల కాలనీ మూడు బజార్ల వద్ద నెలల తరబడి మిషన్ భగీరథ పైప్ లీకేజ్ అవుతున్న పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు కాలనీ వారు ఇబ్బంది పడుతున్నారు ఆ దారిలో వాహనాలు అదుపుతప్పడం వలన ప్రజలు భయ భ్రాంతులు గురవుతున్నారు. మిషన్ భగీరథ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వర్షాలు పడడం వల్ల ఈ సమస్య ఇలాగే కొనసాగితే రాబోయే వర్షాకాలం నీరు కలుషితం అయ్యి జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వల్లెంకుంట అంబేద్కర్ యువజన సంఘం నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అభివృద్ధికి వేసిన ప్రతి టెండర్ ప్రక్రియ తెరచిన పుస్తకమే

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 15, మేజర్ న్యూస్: అభివృద్ధి కి వేసిన ప్రతి టెండర్ ప్రక్రియ తెరచిన పుస్తకమేనని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి తో కలిసి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దొంగలే దొంగ దొంగ అంటున్నారని తెలిపారు. కేటీఆర్ నయిం నగర్ బ్రిడ్జి మీద వరద బాధితులకు ఇస్తానన్న 10 వేలు ఎక్కడ అని ప్రశ్నించారు. కార్పొరేషన్ నుంచి ఫైనాన్స్ క్లియరెన్స్ లేకుండా 50 కోట్ల నిధులను విడుదల చేశారని తెలిపారు. భద్రకాళి అమ్మ వారికి ఏం చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. మీ హయాంలో జరిగిన పా పాలకు నేడు మేము శుద్ధి చేస్తున్నామని చెప్పారు. జైలుకు పోయే ముందు విచక్షణ లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. అమరవీరుల ఆత్మ క్షోభిస్తున్నాయని పేర్కొన్నారు. నిజమైన ఉద్యమ కారులు నేడు మా ప్రజా ప్రభుత్వ హయాంలో న్యాయం జరిగిందని తమ పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ని విమర్శించడమే తప్ప ప్రజలకు మీ హయాంలో చేసిన అభివృద్ధి ఎంటో చెప్పలేదన్నారు. మేము కక్ష్య సాధింపు చర్యలకు దిగితే మీరు మీ నాయకుడు బయట తిరగలేరన్నారు. మీ చరిత్ర ఎంటో ప్రజలకు తెలిసి మిమ్మల్ని పక్కన పెట్టారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు , నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డుకు అడ్డంగా పశువులు

### పట్టించుకోని అధికారులు

### ఇబ్బందుల్లో ప్రజలు

కాటారం, జూన్ 15, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో పశువుల సమస్య తీవ్రంగా మారింది. నిత్యం ప్రధాన రహదారిపై పశువులు ఉండటంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు సాయంత్రం వేళ లో పశువుల రోడ్లపై తిరుగుతూ తిష్ట వేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఎటు నుంచి ఏ పశువు దూసుకుని వస్తుందో తెలియక వాహన చోధకులు బిక్కుబిక్కుమంటూ వాహనాలు నడపవలసిన పరిస్థితి నెలకొంది. అనేకమార్లు పలువురి వాహనా చోధకులపై పశువుల అడ్డుగా రావడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. పశువుల యజమానులు కూడా తమ పశువులను రోడ్లపై వదల వద్దని గతంలో అనేక సార్లు అధికారుల హెచ్చరించిన ఫలితం లేకపోయింది. అసలు ఈ పశువులకు యజమానులు ఎవరు తెలియడం లేదని స్థానికులు అంటున్నారు. కూరగాయల షాపుల, తోపుడు బండ్ల సమీపంలో ఉండే పండ్లు కూరగాయలను తినివేస్తున్నాయని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి రోడ్లపై తిరుగుతున్న పశువులను కట్టడి చేయాలని, చిరు వ్యాపారులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# చిగురిస్తున్న ఆశలు!

మొదటి పేజీ తరువాయి..

దర్శనమిస్తున్నాయి. గతంలో ధరణిలో సాంకేతిక కారణాల వల్ల పెండింగ్ పడిపోయిన భూ సమస్యయలు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి తో పరిష్కారమవుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భూ భారతి గ్రామ సభ ల్లో అధికారులు రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. గ్రామ సభలు ఈనెల 20 వరకు కొనసాగనున్నాయి. సభలు పూరైన తరువాత అధికారులు క్షేత్ర పరిశీలన చేసి భూ సమస్యలు పరిష్కరిస్తారు.

#### చిగురిస్తున్న ఆశలు...

భూ భారతి ద్వారా పరిష్కారం కావొచ్చనే ధీమాలో భూ యజమానులు ఉన్నారు. ఏన్నో ఏండ్లుగా దున్నుకుంటూ ఉమ్మడి ఆంధ్ర పదేశ్ లో హక్కదారులుగా ఉన్న అసైన్డ్ భూములకు గత ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడం తో కొన్ని వేల మంది ప్రజలు పట్టాల కోసం కార్యాలయాల చుట్టూ నేటికి తిరుగుతున్నారు. రెవెన్యూ సదస్సుల్లో అసైన్డ్ భూములకు పట్టాల పైనే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. ఈ నెల 20 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నారు. గ్రామ సభలు ముగిసి పోయిన తరువాతనే తమకు అందిన దరఖాస్తుల పై రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలన చేయనున్నారు. అనంతరం భూముల సమస్యలకు ఒక పరిష్కారం లభించే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇదిలా ఉండగా ధరణి అమలులో ఉన్న సమయంలో తహసీల్దార్ స్థాయి లో పరిష్కారం కాని సమస్యలను ఆర్డిఓ , జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు పంపించే వారు. ఈ సారి కూడ మండల స్థాయిలో ఆప్షన్ ఇవ్వకపోవడంతో గతంలో మాదిరిగానే ఆర్డిఓ , జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు పంపించాల్సి ఉందని రైతులు పేర్కొంటున్నారు. రెవెన్యూ ఉద్యోగుల తప్పిదాల వల్ల పట్టా పాస పుస్కకాలు అందుకోలేని వాళ్ల మండల స్థాయిలోనే కొత్త పట్టా బుక్కులు తీసుకునేలా సవరణ చేయాలనే డిమాండ్ రైతుల నుండి బలంగా వినిపిస్తుంది. అయితే గతంలో కంటే వేగంగానే పైళ్లు కదలడానికి అవకాశం ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఒక్కొ గ్రామంలో 50 నుంచి 80 వరకు భూ సమస్యలకు సంబంధించి వినతి పత్రాలు అధికారులకు అందుతున్నాయి.

# ప్రమాదాలకు నిలయంగా తొర్రూర్ పట్టణ కేంద్రం

### ప్రధాన కూడళ్లలో చీకటైన సిగ్నల్ వ్యవస్థ

### ఆకతాయిల బైక్ విన్యాసాలకు అడ్డాగా మారిన పట్టణం

### చౌరస్తాలలో వేగంగా ప్రయాణం చేస్తున్న వాహనదారులు

### వరుస ప్రమాదాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న స్థానికులు

### జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు

తొర్రూర్ జూన్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు పట్టణ కేంద్రం లో



జనాభా పెరుగుతున్న కొద్దీ రోజురోజుకు ప్రమాదాలకు అడ్డాగా మారుతుందని, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం వరంగల్



జాతీయ రహదారి, నుండి నిత్యం, వాహనాలు వేల సంఖ్యలో రవాణా కొనసాగిస్తుంటాయి, డివిజన్ కేంద్రానికి రోజుకు సుమారు 20000 ల మంది ఈ పట్టణానికి వారి అవసరాల కోసం వచ్చి పోతుంటారు, ఇలాంటి సమయంలో, పట్టణ కేంద్రంలోని మెయిన్ చౌరస్తాలో, గతంలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసినప్పటికీ, ఆ సిగ్నల్స్ మూడు నాళ్ళ ముచ్చటగానే మారిపోయాయి. దానిలో భాగంగా డివిజన్ కేంద్రం కావడంతో కొద్ది రోజులు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసినట్లు చేసి, గత ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దాని మూలంగా ప్రయాణికుల భద్రత, పగటి కలగా మారింది. దీని మూలంగా, తొర్రూర్ పట్టణ కేంద్రంలోని, ఆకతాయిలు బైక్ విన్యాసాలతో, గల్లి గల్లి అటూడికి పోతుందని,రహదారుల వెంట పాదా



చారులు నడవాలంటే, దిన దిన గండంగా మారిందని అటు ప్రయాణికులు ఇటు పాద చారును, చెప్పుకొస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ సిగ్నల్స్ గత కొంతకాలంగా పని చేయకుండా పోయిన మున్సిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని, ప్రజలు బావాటంగా చర్చించుకుంటున్నారు ప్రధానంగా తొర్రూరు పట్టణానికి, బస్టాండ్ చౌరస్తా, అన్నారం రోడ్డు, కూరగాయల మార్కెట్, ప్రధాన కూడల్లు కావడంతో, ఈ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసి ఉంటే, ఇలాంటి, ప్రమాదాలు జరగకుండా, వాహనాల వేగాన్ని అదుపు చేయడానికి, అవకాశం ఉంటుందని, ప్రజలు భావిస్తున్నారు. కావున జిల్లా పోలీసు ఉన్నత అధికారులు ఈ అంశంపై దృష్టిసారించి, తొర్రూరు పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను, పునర్ ప్రారంభించి, ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేసి, వాహన దారులకు, పాదాచారులకు, పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా ఉన్నత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో పట్టణ ప్రజలు వేచి చూడాల్సిందే?

## ప్రజా పాలన అని చెబుతూనే

# కాంగ్రెస్ పాలనలో పేదలకు అన్యాయం

**అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి**

**ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో జరిగిన అవినీతి అక్రమాలను అరికట్టాలి**

**రైతులకు సకాలంలో రైతు భరోసా చెల్లించాలి**

**అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**మాజీ జెడ్పీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి**




తాడ్వాయి జూన్15మేజర్ న్యూస్ సూర్య : అర్హులు అయినా నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,వరి బోనస్, చెల్లించాలని మలుగు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు.ఆదివారం మండలంలోని నార్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిం చాలని గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఇటీవల కాలంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా అనర్హులకే కేటాయించారని,ఈ ప్రభుత్వం పై ఆమె మండిపడ్డారు.అసలైన లబ్దిదారులను జాబితాలో చేర్చకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, డబ్బులు చెల్లించిన వారికే ఇందిరమ్మ ఇండ్లు కట్టబెట్టారని ప్రజలపక్షాన నిలబడి ప్రజలకున్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో నిరుపేదలకు అందించకుండా అనర్హులకే అందించారని,అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తే ఊరుకునేదే లేదని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు అయిన కూడా ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదని ఆమె అన్నారు. రైతులకు సకాలంలో రైతు భరోసా చెల్లించలేదని, సన్న ధాన్యానికి ఇచ్చే 500 బోనస్ వెంటనే చెల్లించాలని,రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు,ఎరువులను అందించాలని ఆమె కోరారు. మంత్రి సీతమ్మ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆమె ఆరోపించారు. మాట ఇచ్చి తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యనే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందించకుండా ఎన్నికల స్టంట్ గా విడుదల చేసి ప్రజలను మభ్య పెడితే ఊరుకునేది లేదని ప్రభుత్వ పథకాలు అర్హులకు చెందకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్,మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి గారు,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దండగల మల్లయ్య,మాజీ ఎంపిటిసి కుక్కల శ్రీను,మాజీ సర్పంచ్లు గొంది శ్రీధర్,శివరాజ్, గుర్రం రామ సమ్మి రెడ్డి,మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగయ్య,అజ్మీరా రతన్ సింగ్, మొక్క భాస్కర్,జీడి బాబు,గోపాలపురం సతీష్, సుభాష్ రెడ్డి,పత్తి గోపాల్ రెడ్డి, కొమురయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

గీసుగొండ జూన్ 15 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన గొర్రె యాదగిరి,శాయంపేట హవేలీ గ్రామానికి చెందిన దాడి కొమురయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో చల్లా వేణుగోపాల్ రెడ్డి,బోడకుంట్ల ప్రకాష్,చంద్రమౌళి,పుండ్రు జయపాల్ రెడ్డి,ముంత రాజయ్య,మంద రాజేందర్,ప్రమోద్ తదితరులు ఉన్నారు.

## కోటగుళ్లలో హైదరాబాద్ సిసిఎస్ అడిషనల్ ఎస్పి పూజలు

గణపురం రూరల్ జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం హైదరాబాద్ సిసిఎస్ అడిషనల్ ఎస్పి గాదరి మనోహర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.






## నూతన డిఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ సమ్మయ్య

కాటారం, జూన్ 15, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లా కాటారం డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణ ను ఆదివారం కాటారం మాజీ ఎంపీపీ సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పలు సమస్యలను డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. మాజీ ఎంపీపీ సమ్మయ్య వెంట మాల మహానాడు జిల్లా అధ్యక్షులు భూపెల్లి రాజు, అఖిల భారత యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం కొమరయ్య యాదవ్, ఆదర్శనగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరీ కుమార్ యాదవ్, కొండ గొర్ల రామనారాయణ, వాసు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

### మండల వ్యవసాయ అధికారిణి శ్రీజ



మల్హర్, జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య : వర్షకాలం 2025 కోసం కొత్తగా పట్టాలు పొంది పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు ఈ నెల 20 లోపు తమ బ్యాంకు అకౌంట్ వివరాలను రైతు భరోసా పోర్టుల్లో నమోదుకై దరఖాస్తు చేసుకోవాలని మల్హర్ రావు మండల మండల వ్యవసాయాధికారిణి బోల్లపల్లి శ్రీజ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం కోసం కొత్తగా దరఖాస్తు చేసే రైతులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ సూచించిన ఫారం,పట్టాదారు పాసుబుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ లను మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు అందచేయాలని అన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఎద్దుల కంటైనర్ ను పట్టుకున్న గణపురం పోలీసులు



గణపురం జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య: సుమారు 29 ఎద్దులను అక్రమంగా కంటైనర్ లో తరలిస్తుండగా పక్కా సమాచారంతో పట్టుకున్నట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో పక్కా సమాచారంతో గణపురం మండల పరిధిలోని కర్కపల్లి గ్రామ సమీపంలో గుర్రంపేట నుంచి హనుమకొండకు ఒక డీసీఎం కంటైనర్ లో 29 ఎద్దులను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. చిట్యాలకు చెందిన డీసీఎం డ్రైవర్ బుస్జురు కుమార్ చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లాకు చెందిన డీసీఎం యజమాని ముహమ్మద్ ముజమ్మిల్లా ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ వివరించారు.

# జిల్లాతో నాకెంతో ప్రత్యేక అనుబంధం

### సంగారెడ్డి కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న ప్రావీణ్య

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో

### ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 15, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా పని చేసిన ఈ ప్రాంతం తనకేంతో ప్రత్యేకమని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న పి.ప్రావీణ్య అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ గా పనిచేసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న పి.ప్రావీణ్య కు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన బెంగళూరు తర్వాత ఎక్కువ కాలం ఉన్న ప్రాంతం ఇదేనని పేర్కొన్నారు. జీవితంలో ఈ ప్రాంతాన్ని ఎప్పుడు గుర్తుపెట్టుకుంటానని అన్నారు. మున్సిపల్ కమిషనర్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా అందరి సహకారంతో సమన్వయంతో పనిచేయడం పట్ల జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు క్రమం తప్పకుండా అధికారులతో సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉండడంతో తరచుగా తహసీల్దార్లు, ఎంపీడీవోలతో ఎక్కువ సమావేశాలు నిర్వహించామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడంలో అధికారులు, ఉద్యోగులు ఎంతో సహకరించారని పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాలు, సమావేశాలు అధికారులు, ఉద్యోగులతో విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రభుత్వ పథకాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడంలో అందరి సహకారం ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా దీర్ఘకాలం పనిచేసిన ఈ ప్రాంతాన్ని జీవితంలో ఎప్పుడు గుర్తుపెట్టుకుంటానని అన్నారు. ఎక్కడ ఉన్నా తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. పరిపాలనలో జిల్లా ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, నాయకులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలు, అధికారులు, ఉద్యోగులు అభిమానాన్ని చూరగొనేలా పరిపాలన సాగించారని పేర్కొన్నారు. కలెక్టర్ ప్రావీణ్య తన పేరుకు తగ్గట్టుగానే పరిపాలన దక్షత ఉందన్నారు. వివిధ ఎన్నికల నిర్వహణను




విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని కార్యక్రమాలు సాఫీగా సాగే విధంగా జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వర్తించారని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో విజయవంతంగా నిర్వర్తించారని తెలిపారు. అన్ని వర్గాలు ప్రజలు, డిపార్ట్మెంట్ లతో కలిసి పనిచేసి జిల్లాను అగ్రపథంలో నడిపించారని అన్నారు. భావి సర్వీస్ లోనూ ఉన్నత స్థాయికి చెరుకోవాలని ఆకాంక్షించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ కలెక్టర్ గా జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా క్షేత్రస్థాయిలో అమలు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రపథంలో నిలిపేందుకు కలెక్టర్ ప్రావీణ్య ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయా శాఖలను, అధికారులు, ఉద్యోగులను ముందుకు నడిపించారని అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా విశేష సేవలను అందించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ గా ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. భవిష్యత్తు లో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఆత్మీయ వీడ్కోలు సమావేశం అనంతరం వివిధ శాఖల అధికారులు, టీజీవో, టీఎన్జీవో, వివిధ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గజమాలలు, పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఖజానా అధికారి శ్రీనివాస్ కుమార్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, టీఎన్జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఇతర సంఘాల నాయకులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.







# క్రీడా పాఠశాలలకు ఎంపిక పోటీలు

హకీంపేటజూన్ 15 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలోని హకీంపేట , కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కోసం మల్హార్ రావు మండల విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి ఎంపిక పోటీలు ఈనెల 18 తేది న ఉదయం 9 గంటలకు మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఎడ్లపల్లి క్రీడా మైదానంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించుతున్నట్లు మండల విద్యాధికారి లక్ష్మణ్ బాబు తెలిపారు. గుర్తింపు పొందిన పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న 31 ఆగస్టు 2016 నుంచి 1 సెప్టెంబర్ 2017 సంవత్సరం వరకు జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు. ఇందులోని అంశాలు ఎత్తు. బరువు. 30 మీటర్ల ప్లేయింగ్ స్టార్ట్ పరుగు .షటిల్ పరుగు స్టాండింగ్ బ్రాడ్ జంపు 800 మీటర్ల పరుగు పందెం. మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్,ఫ్లెక్స్ బిలిటి .టెస్టులను నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ తొమ్మిది పరీక్షల్లో మూడు మార్కుల చొప్పున మొత్తం 27 సాధించిన విద్యార్థులకు ఈనెల 23న జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ వెంట తీసుకురావలసినవి ఆధార్ కార్డు. నాలుగవ తరగతి బోనాఫైడ్ సర్టిఫికెట్ డేట్ అఫ్ బర్త్ కుల ధ్రువీకరణ పత్రం. మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలని మండల విద్యాధికారి




లక్ష్మణ్ బాబు తెలిపారు ఇట్టి సమావేశంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు. 9000948940 ,8639346695

# ఈనెల 17న భూపాలపల్లి జిల్లాకు రానున్న

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## పర్యటనను విజయవంతం చేయాలి

## భూపాలపల్లిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## అధికారులతో కలిసి సభా స్థలం పరిశీలన



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జూన్ 15 మేజర్ న్యూస్:ఈనెల 17 న మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని, పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మంగళవారం ఉదయం పది గంటలకు నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామ శివారులో రూ.200 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మంజూరునగర్ 8 ఇంక్లైన్ రోడ్డులో చర్చి ఎదురుగా ఉన్న మైదానంలో మంజూరునగర్(భూపాలపల్లి), ధర్మరావుపేట(గణపురం మండలం), నవాబుపేట(చిట్యాల మండలం) గ్రామాలల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జెన్ కో లో సింగరేణి జెన్ కో అధికారులతో వేరువేరుగా నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.మొరంచపల్లి



గ్రామం నుండి మంజూరునగర్ లోని సభావేదిక వరకు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాల ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

### మంజూరునగర్ లోని సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

మంజూరునగర్ లోని సభా ప్రాంగాణాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి, జెన్ కో, పోలీసు, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# సైన్స్ మనిషి కంచ కట్టయ్య యాది సభ స్థలాన్ని పరిశీలించిన

# తెలంగాణ స్టేట్ ట్రైకా చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్



చెన్నారావుపేట , జూన్ 15, మేజర్ న్యూస్ సూర్య :మండల పరిధిలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన ఉస్మానియా ప్రొఫెసర్ కంచ ఐలయ్య సోదరుడు కంచ కట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఆయన జ్ఞాపకార్థంగా సోమవారం పాపయ్యపేట గుడ్ షెఫర్డ్ స్కూల్ నిర్వహించే యది సభను తెలంగాణ స్టేట్ ట్రైకా చైర్మన్ తేజ వత్ బెల్లయ్య నాయక్ ఆదివారం సభ స్థలిని పరిశీలించారు.

అనంతరం ప్రొఫెసర్ కంచ ఐలయ్య ను పరామర్శించి మృతిని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మారుమూల ప్రాంతంలో ఉండి సైన్సు టెక్నాలజీ గురించి తెలుసుకొని గుండె సంబంధిత వ్యాధులకు వాల్స్ వేసి జీవితాన్ని జయించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ గుగులోతు వెంకట నాయక్, టీచర్ గుగులోతు హరినాయక్, వరంగల్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మేకల వీరన్న, మహబూబాద్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు తేజవత్ శంకర్ నాయక్, మహబూబాద్ బీసీ సెల్ లింగాల వీరభద్రు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు రవీందర్ మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రేగొండ,జూన్ 15,మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని రేపాక గ్రామంలో ఇటీవల వ్యవసాయ పొలంలో రోట్వేటర్ కొడుతూ బావిలో పడి మృతి చెందిన బోయిని తిరుపతి రాజ్ కుటుంబానికి ఆదివారం తన స్నేహితులు ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. భారతి ఆశ్రమ పాఠశాల 2008-09 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి స్నేహితులు తన మిత్రుడు తిరుపతి రాజ్ కానరాని లోకాలకు వెళ్ళడం పట్ల కంటతడి పెట్టుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తమ మిత్రుడి కుటుంబానికి ఎలాంటి ఆపద రావద్దని తోటి మిత్రులంతా కలిసి కుమార్తె అక్షయ పేరు మీద పోస్ట్ ఆఫీసులో అకౌంట్ ఓపెన్ చేసి సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ.85000 లను ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి తమ ఔదార్యం చాటుకున్నారు. తమ మిత్రుడి కుటుంబానికి ఏ క్షణమైన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతి ఆశ్రమ ఉన్నత పాఠశాలకి చెందిన తిరుపతి రాజ్ పదవ తరగతి మిత్ర బృందం పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాటుపడితే కఠిన చర్యలు

## డిఎస్పి సూర్యనారాయణ



కాటారం, జూన్ 15, మేజర్ సూర్య న్యూస్: పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కాటారం డిఎస్పి సూర్యనారాయణ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాటారం సబ్ డివిజన్లోని అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు. అలాగే శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు అలవాట్లకు బానిసగా మారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలలో పర్యవేక్షించాలన్నారు, గ్రామాలలో సమస్యలు ఉన్న, అక్రమ దందాలు నిర్వహించిన డయల్ 100 కి కాల్ చేయాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఏ గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు.

## విద్యుత్ షాక్ తో ఆవు- దూడ మృతి



వెంకటాపూర్(రామప్ప) జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని బూరుపేట గ్రామపంచాయతీ పరిధిలోగల రైతు భీమినేని రమేష్ కు చెందిన ఆవు, దూడ విద్యుత్ షాక్ తో మృతి చెందాయి. రైతు చెప్పిన వివరాల ప్రకారం మేతకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా తిమ్మాపూర్ పరిధిలోగల ట్రాన్స్ఫార్మర్ సమీపంలో విద్యుత్ షాక్ కు గురైనట్టు తెలిపారు. ఆవు, దూడ విలువ 70.000వేల వరకూ ఉంటుందని అన్నారు. మృతి చెందినఆవు,దూడను విద్యుత్ శాఖ అధికారులు పంచనామా చేశారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిడం వలన తాను జీవన ఆధారం కోల్పోయానని రైతు ఆవేదన చెందారు.విద్యుత్తు అధికారులు తమకు ఆర్థిక సహాయం అందించాలని వేడుకున్నాడు.

# కోటగుళ్లలో అసిస్టెంట్ కమాండెంట్ ఆబ్లిక్ డిఎస్పి అసెంబ్లీ ఇంచార్జ్ తిరుపతి పూజలు

గణపురం, రూరల్ జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో అసిస్టెంట్ కమాండెంట్ ఆబ్లిక్ డిఎస్పి అసెంబ్లీ ఇంచార్జ్ పైడిపెల్లి తిరుపతి కుటుంబ సమేతంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని డిఎస్పీ తిరుపతి ఈ సందర్భంగా అన్నారు.







## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



గీసుగొండ జూన్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మనుగొండ గ్రామానికి చెందిన మూగల సమ్మయ్య ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి మనోధైర్యం చెప్పారు.మండల కాంగ్రెస్ నాయకులు కొమ్ము శ్రీకాంత్ బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు.కార్యక్రమంలో కందికొండ రాజు,కునమల్ల అనిల్,కంబాల రాజమౌళి,కొమ్ము పవన్ కళ్యాణ్, సభితా సాంబయ్య,గుండ అనసూర్య,గ్రామపార్టీ సీనియర్ సూరయ్య, కొమురయ్య, సాంబయ్య,యాదగిరి,నిష్కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎసై రాజ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సాయిబాబా దేవాలయ కమిటీ



ఏటూరునాగారం, జూన్ 15( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం పోలీసు స్టేషన్ కు వాజేడు నుండి ఇటీవల నూతనంగా బదిలీ పై వచ్చిన ఎసై రాజ్ కుమార్ ను ఆదివారం సాయిబాబా దేవాలయం కమిటీ, మర్యాద పూర్వకంగా కలిసి,శాలువతో సత్కరించి స్వీట్ తినిపించి, శుభా కాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ఉపాధ్య క్షుడు బచ్చు సతీష్,ప్రధాన కార్యదర్శి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి.రమేష్, ఆలయ గౌరవ సభ్యులు బచ్చు.సత్యనారాయణ, వెళగందుల మాధవ్, తో పాటు బచ్చు అఖిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పి తిరుపతిని సన్మానించిన పరశురాంపల్లి గ్రామస్థులు



గణపురం రూరల్ జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పరుశురాంపల్లి గ్రామానికి చెందిన పైడిపెల్లి మల్లక్క రాజ కొమురయ్య ల కుమారుడు అసిస్టెంట్ కమాండెంట్ ఆబ్లిక్ డిఎస్పి అసెంబ్లీ ఇంచార్జ్ పైడిపల్లి తిరుపతి ని ఆదివారం పరశురాం పల్లి గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఎంతో కష్టపడి చదువుకొని ఎస్సై స్థాయి నుండి డిఎస్పి స్థాయి వరకు ఎదిగిన తిరుపతిని ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతి రెడ్డి సమ్మిరెడ్డి, కొడారి బాబు యాదవ్, మన్నుర్తి భద్రయ్య, ఉడుత రఘుపతి, ఆకుల శ్రీనివాస్, పెంట దేవేందర్ తదితరులున్నారు.

## ఐ ఎన్ టి యు సి యూత్ కన్వీనర్ గా కుసుమ రామకృష్ణ



భూపాలపల్లి టౌన్ జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి ఐఎన్టీయూసీ యూత్ కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది కన్వీనర్ గా కుసుమ రామకృష్ణ కో కన్వీనర్లు రాజ్ కుమార్, సాయిప్రసాద్, క్రాంతి కుమార్, నాగరాజు, సంతోష్, మోహినొద్దీన్, తిరుపతి, రామ్ కుమార్, శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి వైస్ ప్రెసిడెంట్ చక్రపాణి మైనింగ్ స్టాఫ్ ప్రతినిధి శాఖ కార్యదర్శులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శంకర్, సంగాపురి శ్రీనివాసు అన్ని మైన్స్ ఫిట్ సెక్రటరీలు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు యువ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ఐ రాజేందర్ ను సన్మానించిన యాదవ సంఘం సభ్యులు




రాయపర్తి,జూన్ 15(మేజర్ న్యూస్ సూర్య): ఇటీవల నూతనంగా మండల ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రాజేందర్ ను ఆదివారం మండల కేంద్రం లోని శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో యాదవ సంఘం అధ్యక్షులు కుంట హనుమంతు,ఉపాధ్యక్షులు కసరమైన శీను, ప్రధాన కార్యదర్శి చందు సతీష్,పెద్ద గొల్ల రాజాలు,సార గొల్ల ధర్మయ్య కుమార్,మాజీ అధ్యక్షులు బండి లింగయ్య, బక్కతట్ల సాయిలు,మర్రి వెంకటేశం, చందు మల్లయ్య, చిన్నాల ఉప్పలయ్య,కుంట ప్రభాకర్,వెలుపుల రాజు, చిన్నాల యాదగిరి,కత్తుల వెంకన్న,కసరబోయిన సాంబరాజు,బక్కతట్ల వెంకన్న,కసరపోయిన సుధాకర్, దండిగ్య యాకయ్య,కుంట రాజేష్,నిమ్మల శేఖర్,సాయిలు కసరబోయిన కుమార్,కసరబోయిన రామచందర్,తదితరులు పాల్గొన్నారు

# అల్లం బాలకిషోర్ రెడ్డి ఔదార్యం

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాలు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున అందచేత

గీసుగొండ జూన్ 15 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రానికి చెందిన మేకల మాణిక్యం,చినగారి లచ్చమ్మ, మేకల నరసమ్మ,తాటికొండ బ్రాహ్మా చారి (గురు స్వామి)ఇటీవల మరణించచారు. విషయం తెలుసుకొన్న ప్రజా సేవకులు, అల్లం బాలకిషోర్ రెడ్డి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల ద్వారా పంపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం మర్రెడ్డి,వీరగొని రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ దౌడు బాబు, మాజీ సర్పంచ్ కోల కుమార స్వామి, దౌణికెల రాములు,మేకల యాకుబ్, పొగాకు భిక్షపతి,సునీల్,రామా కుమారా స్వామి,బండారు నరేందర్,సత్తిబాబు, నాగభూషణం,సత్తిబాబు,కురిమిల్ల వేణు, సత్యం,శంకర్, ప్రభాకర్,రాజేష్ ,ఎండి షరీఫ్ ,కోట ఐలయ్య ,దౌడు రాజు ,కంకణాల మల్లేశం,మేకల సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులను వేధిస్తే జైలుకే

## ఎస్ఐ రాజేష్ రెడ్డి

### ర్యాలీ నిర్వహిస్తున్న సీనియర్ సిటిజెను

చెన్నారావుపేట, జూన్ 15, మేజర్ న్యూస్ సూర్య : తల్లిదండ్రులను వేధింపులకు గురి చేసినా. దుర్భాషలాడినా, పట్టించుకోకపోయినా ఆరు నెలల జైలు శిక్ష విధిస్తారని ఎస్సై రాజేష్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మండల పరిధిలోని ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక శివాలయం నుండీ హై స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వృద్ధ తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తే జైలు శిక్షతో రూ.10 వేల జరిమానా , లేదా రెండు విధించేలా 2007 సంవత్సరంలో సవరించిన చట్టంలో రూపొందించారని ఆయన తెలిపారు. వృద్ధ తల్లిదండ్రుల పోసిన బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు. నేటి కాలంలో నిత్యం ఏదో ఒక చోట వృద్ధులపై దాడులు, వేధింపులు జరుగుతున్నాయని , వాటిని వెంటనే ఆపేందుకు సీనియర్ సిటిజన్ ఫోరం మండల అధ్యక్ష , కార్యదర్శులు ఈగ సత్యనారాయణ, ములుక సాంబయ్య కవి అన్నారు. మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వరంగొట్టి కుమార్ స్వామి, జున్ను తుల రామ్ రెడ్డి, తాళ్ల పెళ్లి కొమ్మాలు, గట్ల కృష్ణ , ముత్యం సాంబయ్య, పత్తి అనంతరెడ్డి, డాక్టర్ నరసింహారావు, సిద్ధకుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.






## నూతన ఎస్ఐ రాజ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏటూరునాగారం వర్కింగ్ జర్నలిస్టులు

ఏటూరునాగారం, జూన్ 15 (మేజర్ న్యూస్ సూర్య): ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన స్థానిక ఎస్సై రాజ్ కుమార్ ను ఆదివారం ఏటూరునాగారం వర్కింగ్ జర్నలిస్ట్ లు మర్యాద పూర్వకంగా కలిసి ,శాలువతో సత్కరించారు. అనంతరం పరిచయం చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో సాయి,శ్యామ్,ప్రసాద్,రమేష్,వీరన్న, గంగాధర్ సురేష్.. .తదితరులు వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



చెన్నారావుపేట, జూన్ 15, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మామిండ్ల లచ్చమ్మ-కొమురయ్య దంపతులకు కుమారుడు దయాకర్ - శాలినిల వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి, ఈ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండెం రామ్నాథ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, మండల కిషన్ సేల్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, యువజన మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మురారి రవి, దామోదర్, దిలీప్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆశయానికి మరోసారి ప్రాణం



చెన్నారావుపేట, జూన్ 15, మేజర్ న్యూస్ సూర్య : ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పక్క ఇంటి తో ఓ సామాన్యు ని జీవితం మారుతుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండల పరిధిలోని ముదురు సుగుణ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గృహ నిర్మాణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేద ప్రజలకు చిరకాలంగా ఆశతో ఎదురు చూస్తున్న వసతి కల సకారమయ్యే రోజుని , కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో పేదల కలల రాజధాని ఇందిరమ్మ రాజ్యం పునర్జీవించిందని ఆయన భావోద్యోగంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరిని పరిశీలించి, నిజమైన అర్హులైన వారికి ఇండ్లు అందేలా అధికార యంత్రం గాని ప్రత్యేకంగా ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు. నిర్మాణలలో నాణ్యతకు ఎలాంటి రాజీలేకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని, అర్హులకే మొదట ప్రాధాన్యం ఇస్తున్నమన్న విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్, నాయకులు ఆరోగ్యం, జయేందర్ రెడ్డి, చెవ్వ వెంకన్న, మెంతుల రమేష్, యువ నాయకులు గుగులోతు నాని, వనపర్తి శోభన్, ఆరె కటయ్య, సమ్మిరెడ్డి, ముదురు నవీన్, రమేష్, ఎనగందుల సమ్మక్క, దొంతి జయ, కుమారస్వామి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ గృహ నిర్మాణ పత్రం అందజేస్తున్న రమేష్ యాదవ్

## సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### వర్ధన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తూళ్ళ కుమారస్వామి



వర్ధన్నపేట జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అడుగుతూ ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఫార్ములా ఈ కారు రేస్ కేసులో మరోసారి ఏసీబీ నోటిసులు ఇవ్వడం చాలా దుర్మార్గమని వర్ధన్నపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చడం కోసం డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టే విధంగా అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఎంతో అద్భుతంగా హైదరాబాద్ నగరంలో ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహించడం జరిగిందని కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కక్ష సాధింపు చర్యలు చేపడుతూ ఏదోరకంగా కేటీఆర్ ను కేసులో ఇరికించాలని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నాడని ఇలాంటి బెదిరింపు ధోరనులకు భయపడే ప్రసక్తే లేదన్నారు అభివృద్ధి చేసింది ఎవరో అవినీతి చేస్తున్నది ఎవరో తప్పకుండా వాస్తవాలు త్వరలో బయటకి వస్తాయని తూళ్ళ. కుమారస్వామి అన్నారు.

# చల్వాయిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## 28 సంవత్సరాల తర్వాత

### ఒకచోట కలిసిన మిత్ర బృందం

గోవిందరావుపేట, జూన్ 15 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని చల్వాయి గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగింది. చల్వాయి ప్రభుత్వ పాఠశాలలో 1996-97 సంవత్సరంలో పదవ తరగతి జరిగిన విద్యార్థుల బృందం ఒక్కచోటికి చేరింది. 28 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయుల పాటలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. చిన్ననాటి జ్ఞాపకాలకు గుర్తుగా గతంలో వాడిన దాగుడుమూతలు, కోకో ఆటలాడుతూ వయసును మర్చిపోయి మళ్ళీ పదవ తరగతి విద్యార్థులుగా ఊహించుకుంటూ విద్యార్థుల సమ్మేళనాన్ని ముగించారు. కాగా విద్యార్థులను ఒక చోటికి చేర్చడంలో శ్రమించిన విద్యార్థుల బృందాన్ని సహచర మిత్రురాలు ఎటుకూరి అనిత ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సలేంద్ర రాజకుమార్, తాటిపల్లి రాజు, గుంట శంకర్, లావుడియా లచ్చిరం, రాజేష్, బొడిగ రఘువీర్, సామ శ్రీను, బల్లె ముత్తయ్య, ఊరపెద్ది మల్లేష్, ఐతరాజు, మందటి సారంగపాణి, కన్నెగంటి సురేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్

### కార్పొరేట్ శక్తుల మేలు కోసం బిజెపి ఊడిగం

### పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

### ఘనంగా సిపిఐ భూపాలపల్లి పట్టణ 18 వ మహాసభలు




భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 15 మేజర్ న్యూస్: దేశంలో కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ చేపట్టిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ భూపాలపల్లి పట్టణ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభ ప్రాంగణంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సుభాష్ కాలనీలోని సింగరేణి ఫంక్షన్ హాల్ లో జరిగిన మహాసభకు సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్రం ఎంతోమందిని పాశవికంగా హత్య చేస్తున్నదని అన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశంలోని సహజ వనరులను కట్టబెట్టేందుకు, అడవులను వారికి అప్పగించేందుకు మావోయిస్టులను లేకుండా చేసేందుకే ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒకవైపున మావోయిస్టులు తాము చర్చలకు సిద్ధమని ప్రకటించినా, లొంగిపోతున్నా వారిని చంపడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి మావోయిస్టులను దేశంలో లేకుండా చేస్తామని చెప్పడం ఫ్యూడల్, ఫాసిజం, హంతకుల మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలకు జరపాలని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మరోవైపు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, సింగరేణి సంస్థలను ప్రైవేటు పరం చేసి నిర్వీర్యం చేయడం కోసం కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను వారికి దారాధత్తం చేస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలకు వంతపాడుతూ పేదల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు వేలకోట్ల రూపాయల రాయితీ కల్పించి పేదల పై మాత్రం పెనుభారాలు మోపుతున్నారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో ప్రధాని మోడీ పావుగా మారాడాని, అమెరికాలో మన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా మోడీ మాట్లాడడం లేదని అన్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని ప్రజలు మళ్లీ కాంగ్రెస్ అధికారం ఇచ్చారని అన్నారు. కాలేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని, కాలేశ్వరం వల్ల ఉమ్మడి వరంగల్ భూపాలపల్లి జిల్లాలకు ఒక్క ఎకరానికి నీరు అందలేదని అన్నారు. ఎప్పటికైనా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని, భవిష్యత్తులో ప్రజల పక్షాన మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.



### భూపాలపల్లి మున్సిపాలిటీపై ఎర్రజెండా ఎగరేద్దాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భూపాలపల్లి మున్సిపాలిటీ పై ఎర్రజెండాను ఎగరవేద్దామని సిపిఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నూతన కమిటీ నిర్ణయాలను అమలు చేసే దిశగా పనిచేయాలని కోరారు.ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని మహాసభలో తీర్మానించారు.మీరు చేయబోయే ప్రతి పోరాటం లో రాష్ట్ర, జిల్లా పార్టీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఈ మహా సభల్లో సిపిఐ కౌన్సిల్ సభ్యులు గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, జి శ్రీనివాస్, మాతంగి రామ్ చందర్, కొరిమి సుగుణ, మాజీ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి, ఆసిఫ్ పాషా, తాళ్ల పోషం నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్ తో పాటు 250 మంది డెలిగేట్స్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

రాయపర్తి,జూన్ 15(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని దుబ్బ తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దేదావత్ కమల, గ్రామ పార్టీ అధ్యక్షులు దేదావత్ జగన్, దేదావత్ శాంతమ్మ, శివరామపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నాగపూరి శ్రీనివాస్ తాళ్లపల్లి వెంకటయ్య చెడుపాక రాజు,చెడుపాక శ్రవణ్ లు ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుం డగా ఆదివారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటాన ని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గారె నర్సయ్య, ఐత రామ్ చందర్, ఆనంతుల కృష్ణ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చందు రామ్, ఎండీ యాసఫ్,సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మను, జాటోత్ అనిల్, దికొండ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో వ్యక్తి మృతి



తొర్రూర్ జూన్ 15 మేజర్ న్యూస్ (సూర్య): రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన తొర్రూరు పట్టణ కేంద్రంలో . శనివారం రాత్రి చోటుచేసుకుందని, తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, తొర్రూరు పట్టణానికి చెందిన ,సర్వి రమేష్ (42) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై బస్టాండ్ కు వెళ్లి తిరిగి తన ఇంటికి,అన్నారం రోడ్డులో వెళ్తున్న సమయంలో, ఎదురుగా వస్తున్న జఫర్గడ్ మండలానికి చెందిన జువారి బన్నీ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంతో ఢీ కొనడంతో రమేష్ తలకు తీవ్ర గాయమవడంతో చెవిలో నుండి రక్తస్రావం జరిగింది. అతన్ని స్థానికులు తొలుత వరంగల్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో, హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతు రమేష్ ఆదివారం ఉదయం 11:45నిముషాలకు మృతి చెందాడు.మృతుడి అన్న సర్వి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది. ఎస్సై తెలిపారు.

## నాపాక దేవాలయాన్ని సందర్శించిన సీఐ దంపతులు



చిట్యాల, జూన్ 15 మేజర్ న్యూస్ మండలం నైన్ పాక గ్రామంలోని నాపాక లక్ష్మీ నరసింహస్వామి సర్వతో భద్ర ఆది ఏకశిలా క్షేత్రాన్ని ఆదివారం భూపాల్ పల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ లక్ష్మి దంపతులకు ఆలయ అర్చకులు పెండ్యాల ప్రభాకరాచార్యులు ప్రత్యేక పూజ చేసి ఆలయ విశిష్టత గూర్చి తెలిపారు. వారి వెంట సిరసనగండ్ల శేషాచార్యులు నీలిమ దంపతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



నెల్లికుదురు జూన్ 15 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఫాదర్స్ డే వేడుకలను మున్నూరు కాపు సంఘం పెద్దలతోకేక్ కట్ చేసి ఫాదర్స్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి నాన్న అనే వ్యక్తి పిల్లర్ లాగా,సైనికుడి లాగా గుర్తు చేస్తూ కంటికి రెప్పలా కుటుంబాన్ని కాపాడుకుంటారనిఅన్నారు. అనంతరం పెద్దల ఆశీర్వాదం తీసుకొని ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సలుగుకొౌదయ్య, రంగయ్య,బిట్ల రామయ్య ,పులి భద్రయ్య,బిట్ల లక్షయ్య, ఎనబోతుల వెంకటయ్య,భూషయ్య,పులి నర్సయ్య తదితరులు ఉన్నారు.

## వాట్సప్ ఎంఎంఎస్ లలో వచ్చేలింకులతో అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ చిర్ర రమేష్ బాబు



నెల్లికుదురు జూన్15 మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వ పథకాలకు అప్లై చేస్తున్న ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఫైబర్ నేరగాళ్లరోజురోజుకు విపరీతంగా మోసాలు చేస్తున్నారనిప్రజలందరూ అప్రమత్తంగా వ్యవహ రించాలని ఎస్సై రమేష్ బాబు అన్నారు.ఆదివారం సైబర్ నేరగాలను ఉద్దేశించి మాట్లాడుతూవాట్సాప్ లలో ఎంఎంఎస్ లలో వచ్చే లింకులనుఓకే చేయకూడదని,సీఎం కిసాన్,ముద్ర లోన్స్ వంటి పేర్లతోప్రజలకువలవేస్తూ మోసం చేస్తున్నారని అన్నారు.అవసరాల పెట్టుబడుల కోసం మోసపూరిత లింకులను,సోషల్ మీడియాలను నమ్మవద్దని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులమాటలునమ్మి డబ్బులు ఇన్వెస్ట్ చేయొద్దని సూచించారు.

## దసరాలోగా ఇందిరమ్మ ఇండ్ల

# నిర్మాణం పూర్తి చేసుకోవాలి




### మాజీ జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్

జఫర్ గడ్, జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య: దసరాలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని ఇందిరమ్మ ఇండ్లలో దసరా సంతోషంగా జరుపుకోవాలని మాజీ జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గుపోసే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత, తెలంగాణ రాష్ట్రంలో, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో, పేదింటి వారి కల నెరవేరడం, ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరు మీద కాలయాపన చేసి,ప్రజలను మభ్యపెట్టిందే, తప్ప, ప్రజల కోరిక నెరవేర్చలేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు నిరాడంబరంగా, చేరుతుండడంతో, ర్వలేని ప్రతిపక్షాలు, ప్రతిపక్ష నాయకులు, వారి ఉనికి చాటుకోవడం కోసం మాత్రమే,ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని,ఎమ్మెల్యే కడియం శ్రీహరినియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పదంలోనికి నడిపిస్తూ, రాష్ట్రంలోనే ముందంజలో ఉన్నారనిఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి , బాధ్యతలు స్వీకరించిన వెంటనే అంకితభావంతో, పనిచేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కూడా నిరంతరం కృషి చేస్తున్నాడని ఆమె తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ఎమ్మెల్యే శ్రీహరి పై అనుభసరపు విమర్శలు చేస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

అనవసరమైన రాద్ధాంతాలు మానుకొని, పేదింటి ప్రజల ఇళ్ల నిర్మాణం, సహకారం చేసుకునే దిశగా, వారి వంతుగా, కూడా కృషి చేయాలని హితవు పలికారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించడం మానుకొని అభివృద్ధిలో కలిసి రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇల్లౌదుల అశోక్ , గొట్టే రాజు వేల్పుల శేఖర్, వేల్పుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల గెలుపు కొరకు

# యువజన కాంగ్రెస్ కష్టపడాలి




### యూత్ కాంగ్రెస్ అభివృద్ధిపై స్టేట్ అధ్యక్షుడితో చర్చ

### యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్

ఆత్మకూరు జూన్ 15,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ తో అన్నారు.ఆదివారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ సూచనలతో పరకాల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి యూత్ కాంగ్రెస్ అభివృద్ధిపై చర్చించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు ముఖ్య పాత్ర పోషించి యూత్ కాంగ్రెస్ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు.

రాబోయే కాలంలో యువజన కాంగ్రెస్ నాయకులకు రాష్ట్రంలో బంగారు భవిష్యత్తు ఉంటుందని భరోసానిచ్చారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కమిటీల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ యొక్క సమావేశంలో అనంతుల భరత్ కుమార్, స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎర్రమల్ల రాంరెడ్డి, పరకాల నియోజకవర్గ నాయకులు పోలేపాక కార్తీక్,శ్రీనాథ్ తదితర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడంలో వెనకడుగు వేయను: ఆకుతోట సతీష్



## ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని సేవలందిస్తా జడ్పిటిసి బరిలో స్థానం కల్పించండి

నెల్లికుదురు జూన్ 15 మెజర్ న్యూస్(సూర్య) ప్రజలకు సేవ చేయడంలో వెనకడుగు వేయనని, వచ్చే స్థానికఎన్నికలలో జడ్పిటిసి బరిలో స్థానం కలిపించాలని అన్నారు.మండలంలోని రామన్నగూడెం గ్రామానికిచెందిన ఆకుతోట సతీష్ ఈనెల ఆఖరిలోగా స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున జడ్పిటిసి ఎన్నికలబరిలో స్థానం కల్పిస్తే మీ మనిషిగా ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. చిన్నతనం నుండి ప్రజలకు సేవలు అందించడంలో ఉత్సాహంగా ముందున్నానని ,ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలలో తండాలలో దేవాలయాలకుఆర్థికంగా నిధులుఅందించడంలో, చనిపోయినకుటుంబాలకు ఆర్థిక సహాయం అందించామని అన్నారు.ఎటువంటి భేద భావం లేకుండాప్రజలు న్యాయంగాపనులునిర్వహిస్తానని,ఎమ్మెల్యే సహకారంతోప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి,అభివృద్ధి పనులుజరిగేలా, ప్రభుత్వాన్ని ఇచ్చే సంక్షేమ





పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలాతన వంతు కృషి చేస్తాననిఅన్నారు.తన ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## సిపిఎం మహా ధర్నాను జయప్రదం చేయండి

### ఇంటి నెంబర్లు ఇవ్వాలని--రేపు జరిగే కలెక్టర్ కార్యాలయం ముందు 24 గంటల మహా ధర్నాను జయప్రదం చేయండి

### జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి



జనగామ టౌన్ జూన్ 15(సూర్య): జనగామలోని మూడో విడత ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 24 గంటల మహా ధర్నాను జయప్రదం పిలుపునిచ్చారు. జనగాం పట్టణంలో సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం అధ్యక్ష వేంచగా జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ మూడో విడత ఇందిరా మహిళలకు పట్టాలు ఇచ్చిరు కానీ ఆ స్థలాల్లో చిన్న చిన్న ఇల్లు వేసుకున్నారు ఆ ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని ఈ ధర్నా నిర్వహిస్తున్నాం కలెక్టర్ స్పందించి ఇంటి నెంబర్లు వేయించాలి లేకపోతే ఆమరణ నిరాహారదీక్షకు కొనుక్కుంటామని వారు అన్నారు. ప్రజల పక్షాన ఎర్రజెండా నిలబడుతుంది మున్సిపల్ కమిషనర్ నెంబర్ వేస్తారని మాయమాటలు చెబుతూ కాలం వెళ్లగొడుతున్నారు తప్ప వేసింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి ఈ దీక్షకు జనగామ పట్టణ ప్రజలు మరియు అన్ని వర్గాల రాజకీయ నాయకులు ప్రజాసంకల్ నాయకులు ప్రజాతంత్ర వాదులు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు... ఈ కార్యక్రమంలో జనగాం పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత పందిల్ల కళ్యాణి బాల్నే వెంకట మల్లయ్య బోట్ల శ్రావణ్ పాము పూట్ల చందు మంగ బీరయ్య కనకాచారి తదితరులు పాల్గొన్నారు



## ఐఐటి ర్యాంక్ సాధించిన అఖిల్ కి ఘన సన్మానం

నెల్లికుదురుజూన్ 15 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన గాదే అఖిల్ ఐఐటిలో ఆల్ ఇండియాఎస్సీ కేటగిరీలో 2032వ ర్యాంకు సాధించడం అభినందించదగ్గ విషయమని మాజీ వైస్ఎంపీపీ జెల్ల వెంకటేష్ అన్నారు.ఆదివారం మండలంలోని ఎర్రబెల్లి గూడెంఅఖిల్ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి సన్మానించి, అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి చదువులో అత్యంత ప్రతిభ కనబరిచి రాంకు సాధించడం ఎంతో గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలోతొర్రూరు వ్యవసాయ మార్కెట్ తెలంగాణ రాష్ట్రమాజీ జీలకర్ర యాలాద్రి,బ్రాహ్మణ కొత్తపల్లి మాజీ ఎంపిటిసి జెల్ల పరశురాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోనుగోటి కిషన్ రావు,ఎర్రబెల్లి గూడెం బిజెపి అధ్యక్షులు జిలకర యాకయ్య,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వంగాల ఈశ్వర్,యువజన సంఘాల అధ్యక్షులు కెక్కర్ల వెంకటేష్,వంగాల మైసమ్మ, గాదెకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అమ్మ ఫౌండేషన్

జనగామ టౌన్ జూన్ 15(సూర్య): జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో ఓడపల్లి శాంతాదేవి 4 వర్ధంతి సందర్భంగా వృద్ధులకు చీరలు టవల్స్ వస్త్ర దానం అరటి పండ్లు అందించి ఘనంగా ఓడపల్లి శాంతా దేవిని కుటుంబ సభ్యులు స్మరించుకున్నారు ఈకార్యక్రమాన్ని భర్త ఓడపల్లి నాగభూషణం కూతురు అల్లుడు రవళి భరత్, స్వప్నిల్ ఇందు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వామిలై కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు ఓడపల్లి శాంతాదేవి కుటుంబ సభ్యులను అభినందించారు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ప్రజలు సందర్భం ఏదైనా కానీ నిరాశ్రయులకు అనాథలకు వృద్ధులకు అండగా నిలబడాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారుఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు నల్ల వినోద్, బింగి నర్సింహులు , లకన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



పాలకుర్తి జూన్ 15 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దర్గాని శ్రీను అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో ఆదివారం పాలకుర్తి జనగామ రూట్ శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శ్రీను కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తొర్రూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అనుముల ఆంజనేయులు మాతృమూర్తి రాధమ్మ ఇటీవలే మృతి చెందడంతో సోమేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు రాధమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు గిరగాని రవి గౌడ్ మాట్లాడుతూ ఆటో యూనియన్ సభ్యుడు శ్రీను మృతి అటో యూనియన్ కు తీరని లోటని అన్నారు. ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో ఇలాంటి విషాదం నెలకొన్న ఆటో యూనియన్ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు రేగుల యాకయ్య, గోనె మహేందర్, ఉపాధ్యక్షులు కసిరబోయిన నరేష్, ఆటో యూనియన్ కార్యదర్శి చిదురాల కృష్ణమూర్తి, యూనియన్ బాధ్యులు గుగులోతు దేవోజి, మామిండ్ల కర్ణాకర్, గుగులోతు బాలు, గుగులోతు జలంధర్, బీరెల్లి లచ్చయ్య, పసులాది యాకయ్య, అనిల్, గోనె కిరణ్, గాదరి వెంకన్న, కొన్నె యాకయ్య, ఎండి బషీర్, ఇటికాల సోమన్న, దర్గాని సురేష్ లతోపాటు సభ్యులు పాల్గొన్నారు.